# కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

**టీఎస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి డిమాండ్**

**కంది, మార్చి 18, ప్రభాతవార్త:** కంగ్టిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను అక్రమార్కుల నుంచి లాగేసుకుని పేదలకు ఇళ్ల స్థలాల కొరకు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటి డిమాండ్ చేసింది. శనివారం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు మాట్లాడుతూ కందిలోని 460 నుంచి 615 వరకు ఉన్న సర్వే నంబర్‌లలో ప్రభుత్వ భూములు ఉన్నట్లు రికార్డులు చూయిస్తున్నా సదరు భూముల్లో పెద్దలుగా చెలామణి అవుతున్న అక్రమార్కులు కబ్జా చేసుకున్నారని మండిపడ్డారు. పేదలు వందల గజాల్లో ఇండ్లు కట్టుకుంటే అధికారులు చెప్పాపెట్టకుండా వచ్చి పేదలను చెదరగొడుతున్న ఈ తరుణంలో పెత్తందారులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నా చూసిచూడనట్లుగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. రెవిన్యూ సర్వేయర్లతో సదరు సర్వే నంబర్‌లతో సర్వే చేయించి ప్రభుత్వ భూమి అక్రమార్కుల కబ్జా నుంచి బయటపడే అవకాశాలు ఉన్నాయని, సదరు భూములను పేదలకు ఇండ్ల నిర్మాణం కొరకు కేటాయిస్తే పేదలకు ప్రయోజనం కల్గుతుందన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నేడు మల్లన్న అర్ధరాత్రి అగ్నిగుండాలు

**కొమురవెల్లి, మార్చి 18, ప్రభాతవార్త :** కొమురవెల్లి బ్రహ్మోత్సవాల్లో నేడు చివరి అదివారంతో పాటు అగ్నిగుండాల కార్యక్రమం ఉండడంతో రాష్ట్ర నలుమూల నుంచి భక్తులు భారీగా తరలిరా నున్నారు. ఈ సందర్భంగా వరంగల్, కరీంనగర్, మెదక్ తదితర పూర్వపు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రానున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు మొక్కులు చెల్లించుకోనున్నారు. భక్తులు మల్లన్నకు బోనం సమరిప ఓంచి పట్నం వేసి మొక్కులు చెల్లించుకోనున్నారు. మరి కొ ందరూ భక్తులు మల్లన్నను దర ్శనం చేసుకొని మల్లన్న గుట్టపైన ఎల్లమ్మకు బో నం చేసి మొక్కలు తీర్చుకుంటారు. అర్థరాత్రి అలయవర్గాల అధ్వర్యంలో నిర్వహించే అగ్నిగుండాల కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మల్లన్న క్షేత్రంలో మొక్కులు పూర్తి చేసుకొని కొండపోచమ్మ, నల్లపోచమ్మ అలయాలకు తరలివెల్లి అక్కడ బోనాలు అమ్మవార్లకు వద్దకు తరలివెళ్లనున్నారు. స్వామి వారి క్షేత్రానికి తరలివచ్చే భక్తుల కోసం అలయ పాలక మండలి, అలయ సిబ్బంది సేవలందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం అన్ని వసతులు కల్పిస్తున్నామని మల్లన్న అలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గీస బిక్షపతి తెలిపారు.



బిజెపి పార్టీ శ్రేణులను అరెస్టు చేస్తున్న పోలీసులు

## టిఎస్‌పిఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజ్ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని.. ఘటనకు బాధ్యత వహిస్తూ మంత్రి కెటిఆర్ రాజీనామా చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ ఘటనపై శనివారం పార్టీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు వద్ద పార్టీ శ్రేణులు రోడ్డు బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు లక్ష రూపాయాల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కెసిఅర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమవుతుందన్నారు. గ్రూప్-1 ప్రాథమిక ప్రశ్నా పత్రాన్ని లీక్ చేసి లక్షల మంది విద్యార్థుల ఉసురుపోసుకున్నారని మండిపడ్డారు. పేపర్ లీకేజ్‌పై ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. సిఎం కెసిఅర్ వెంటనే స్పందించాలన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగి బిఅర్ఎస్ సర్కారు పని చేస్తుందన్నారు. అనంతరం నిరసన వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంబటి బాలేష్‌గౌడ్, సురేష్‌గౌడ్, కోడూరి నరేష్, శ్రీనివాస్ యాదవ్, ఉడత మల్లేశం యాదవ్, తొడుపునూరి వెంకటేశం, వెంకట్, విద్యాసాగర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, మధుసూదన్, మనోహర్ యాదవ్, రవీందర్‌రెడ్డి, వెంకట్, దినేష్, శ్రీనివాస్, పద్మ, సుగణ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ కలెక్టరేట్ ముందు బీజేపీ నాయకులు నిరసన



కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

**మెదక్ అర్బన్, మార్చి18 ప్రభాతవార్త:**

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటనపై శనివారం బీజేపీ శ్రేణులు మెదక్ కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. బీజేపీ నాయకులు కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని నిలువరించే ప్రయత్నంలో స్వల్ప తోపుటాల జరిగింది. టీఎస్‌పీఎస్సీ అభ్యర్థులకు సీఎం కేసీఆర్ క్షమాపనలు చెప్పాలని, ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన అభ్యర్థులకు లక్ష రూపాయల నష్ట పరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని, అదేవిధంగా టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజయ్, సురేష్, అసెంబ్లీ కన్వీనర్లు మధు, మల్లేష్‌గౌడ్, గోవింద్, నాయకులు రఘువీర్‌రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, బెండె వీణ, మల్లారెడ్డి, మండల అధ్యక్షులు ప్రసాద్, ప్రభాకర్, రంజిత్‌రెడ్డి, సంతోష్ చారి, రాజు, శంకర్‌గౌడ్, చంద్రశేఖర్, నర్సింలు, రాకేష్, దశరథ్, అంజిగౌడ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యం వల్లనే నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకం



కలెక్టరేట్ కార్యాలయంముందు ఆందోళన చేస్తున్న దృశ్యం

**సంగారెడ్డి బ్యూరో మార్చి 18,ప్రభాతవార్త:**

టిఎస్‌పిఎస్ అధికారులు, తెలంగాణ ప్రభుత్వ వైఫల్యం వల్లనే లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయని బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రపార్టీ పిలుపు మేరకు శనివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు అందోళన చేపట్టారు. బిఆర్ఎస్‌పార్టీ అనుచరులు, బందువులకు ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ప్రశ్న పత్రాలు లీక్‌లు జరిగాయని ఆరోపించారు. దీనికి బాద్యత వహిస్తూ మంత్రులు కెటిఆర్, సబితాఇంద్రారెడ్డి, కమీషన్ సభ్యులందరు రాజీనామాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు రాజేశ్వరరావు దేశ్‌పాండే, హన్మంతురెడ్డి, కె.సంగమేశ్వర్, గోదావరి అంజిరెడ్డి, జగన్నాథ్, జనార్ధన్, రమేష్, సారకృష్ణ, శివరాజ్ పాటిల్, అశ్వంత్, మురళీధర్‌రెడ్డి, రవి శంకర్, నర్సింహ్మారెడ్డి, సాయికుమార్, సురేందర్, రమేష్, ఠకుర్, ఎల్లయ్య, సదానందచారీ, మోహన్‌రెడ్డి, ఈశ్వరీ, వనజ. వీన, నాగారం సంతోష్, విక్రమ్, శంకర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మేళాలో పాల్గొన్న ఆత్మ కమిటీ డైరెక్టర్

**గజ్వేల్, మార్చి 18 (ప్రభాతవార్త):**

కేంద్రీయ ఔషధ మరియు సుగంధ మొక్కల సంస్థ పరిశోధన కేంద్రం హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో జరిగిన కిసాన్ మేళా కార్యక్రమానికి గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేశం రైతులతో కలిసి తరలివెళ్ళారు. ఈ కిసాన్ మేళాలో నిమ్మగడ్డి, కలబంద, తులసి, వట్టివేరు అశ్వగంధ, నేలవాము, నేల తంగేడు తదితర మొక్కల యాజమాన్య పద్ధతుల గురించి, మొక్కల పెంపకం గురించి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమంలో రైతులు కాటు రాజు, ఏల మల్లేశం, బెదరమైన బిక్షపతి, కాటు చిన్నరాజు, వ్యవసాయ అధికారి గణేష్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.



మంత్రి నిరంజన్‌రెడ్డితో ఆత్మ కమిటీ డైరెక్టర్, రైతులు

# చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరి అరెస్టు

**బంగారు పుస్తెల తాడు.. రెండు సెల్‌ఫోన్లు, బైక్ స్వాధీనం : రిమాండ్‌కు తరలింపు డీఎస్పీ**

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 18, ప్రభాతవార్త ః**

రామాయంపేట మున్సిపాలిటీలో శుక్రవారం నాడు చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డ ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి తెలిపారు. శనివారం నాడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాటాడుతూ రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామానికి చెందిన రాగి రాజమణి స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు ముందర నిలబడి ఉండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి ఆమె మెడలో నుండి మూడున్నర తులాల పుస్తెల తాడుని లాక్కెళ్లిపోయారు. ఇట్టి విషయాన్ని పోలీస్‌లకు తెలుపగా సీసీ కెమెరాలను పరిశీలించి నిజాంపేట వైపుకు వారు పోయారని గుర్తించనట్లు ఆయన తెలిపారు. ఈమేరకు కోనాపూర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సాయంత్రం ఇద్దరు అనమానాస్పదంగా కనపడటంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ఇట్టి చైన్ స్నాచింగ్ నేరాన్ని ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. కాగా చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డ ఇద్దరు పాత నేరస్థులేనని ఆయన తెలిపారు. ఇందులో ఒకరు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పోతారెడ్డిపేట గ్రామానికి చెందిన కుర్నాల్‌పల్లి రంజిత్‌కుమార్ అని అతను కూలీ పనులు చేస్తూనే దొగతనాలకు పాల్పడుతున్నాడన్నారు. ఇతనిపై భూంపల్లి పోలీస్‌స్టేషన్‌లో 7 కేసులు, దుబ్బాకలో 1 కేసు ఉన్నట్లు ఆయన తెలిపారు. కాగా ఇతను ఫిబ్రవరి 25న జైలునుండి బయటకు వచ్చారన్నారు. ఇంకొకరు దుబ్బాక మండలం దుంపలపల్లి గ్రామానికి చెందిన దొమ్మాట సుధాకర్ అని ఇతను పేయింటర్‌గా పనిచేస్తున్నాడని, ఇతనిపై దుబ్బాక పోలీస్‌స్టేషన్‌లో రెండు ఫోక్సో కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఇతను సైతం జైలుకెళ్లి జనవరి 30న బయటకు వచ్చారని తెలిపారు. వీరిద్దరికీ సిద్దిపేట జైలులో పరిచయం అయ్యి రామాయంపేటలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడినట్లు ఆయన తెలిపారు. వీరి నుండి మూడు తులాల బంగారు పుస్తెలతాడుతో పాటు రెండు సెల్‌ఫోన్లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్ని ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎసనఐ రంజిత్, సిబ్బంది ఉన్నారు.



చైన్ స్నాచర్‌లను ప్రవేశపెట్టి విలేఖరులతో మాట్లాడుతున్న డిఎస్పీ యాదగిరిరెడ్డి

## మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు

**-24 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు**

**సంగారెడ్డి టౌన్, మార్చి 18, ప్రభాతవార్త:** అక్రమ సంబంధం నెరుపుతున్న వ్యక్తితోనే కాకుండా అక్రమ తిరుగుళ్లు తిరుతున్న మహిళను హత్య చేసి మెడకు, కాళ్లకు, చేతులను ఒక దగ్గర కట్టేసి గోనె సంచిలో కుక్కి పట్టణ శివారులోని మహబూబ్ సాగర్ చెరువులో ఈ నెల 16న పారేసిన శవాన్ని గుర్తించిన పోలీసులు గుర్తు తెలియని మహిళ హత్య శవంగా కేసు నమోదు చేసిన పోలీసులు అక్రమ సంబంధం నెరుపుతున్న వ్యక్తే కవిత (28)ను హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించి పట్టణ ఎస్ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు కవితను 10 సంవత్సరాల క్రితం కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా నాగారం గ్రామానికి చెందిన లక్ష్మణ్‌తో వివాహం జరిగింది. వీర సంసార జీవితంలో ఒక ఆడ పిల్ల, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. భర్త అక్రమ సంబంధం పెట్టుకోవడంతో ఇద్దరి మధ్య మనస్పర్ధలు వచ్చి వేరు వేరుగా ఉంటున్నారు. బతుకు దెరువు కోసం కవిత జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణానికి వచ్చి కూలీ పనులు చేసుకుంటూ కాలాన్ని వెల్లదీస్తోంది. కోహీర్ మండలం పైడిగుమ్మల గ్రామానికి చెందిన మంగలి కృష్ణయ్య (ప్రస్తుతం సంగారెడ్డి పట్టణంలో నివాసం) పరిచయం ఏర్పడంతో ఇద్దరు ఒకే గదిలో ఉంటూ వస్తున్నారు. కృష్ణయ్య రాత్రి పనులు ముగించుకుని ఇంటికి వచ్చేవాడన్నారు. కవిత పని మీద అంటూ రాత్రి 10 గంటల నుంచి 12గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చేది. కవిత వేరే వ్యక్తిలో అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానించిన కృష్ణయ్య ఈ నెల 12న రాత్రి 10.30గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి పడుకోగా కవిత రాత్రి 11గంటలకు ఇంటికి రాగా తడువెందుకయిందని నిలదీయగా ఇద్దరి మధన గోడవ చోటుచేసుకుంది. కవితిను హత్య చేసి గోనె సంచిలో కుక్కేసి గ్రామ శివారులోని మహబూబ్ సాగర్ చెరువులో పారేసి వెళ్లిపోయాడన్నారు. గుర్తు తెలియని మహిళ శవంగా కేసు నమోదు చేసిన సంగారెడ్డి పట్టణ పోలీసులు కేసు వివరాలను పరిశీలించి తమ దైన రీతిలో పరిశోధన చేయగా హంతకుడు కృష్ణయ్యగా గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా తానే హత్య చేసినట్లు కృష్ణయ్య ఒపుకున్నాడన్నారు. నిందితుడు కృష్ణయ్యను శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వివరించారు. కేసును 24గంటల్లో చేధించిన సంగారెడ్డి పట్టణ ఎస్ఐ, క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్‌పి యం రమణకుమార్, ఎస్‌డిపిఓలు ప్రత్యేకంగా అభినందించారు.

# రైస్ మిల్లర్ అరాచకాలకు అడ్డే లేదా..

**రూ.60 కోట్ల వరి ధాన్యాన్ని అధికారులు ఎలా కట్టబెట్టారు**
**ఇదేమిటని ప్రశ్నిస్తే చంపిస్తానని బెదిరింపులు**
**జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్**

**మెదక్ అర్బన్, మార్చి18 ప్రభాతవార్త:** రైస్ మిల్లర్ శ్రీధర్‌గుప్త అరాచకాలకు అధికారులు, కొంత మంది రైస్ మిల్లర్లు తోడై తోటి రైస్ మిల్లర్లను బీహార్ గ్యాంగ్‌లతో చంపిస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్ అన్నారు. శనివారం స్థానిక ఏరియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్ అయిన శ్రీధర్‌గుప్తకు అసోసియేషన్‌లో మెంబర్ షిప్ కూడా లేదని, అయినా జిల్లా ఉపాధ్యక్షుడినని చెప్పుకుంటూ జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లను బెదిరింపులకు గురిచేస్తూ తాను ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని రేషన్ బియ్యం రీసైక్లింగ్ ద్వారా గోదాంలకు తరలిస్తున్నాడని, దీనికి అధికారులు సహకరిస్తూ, మిగతా మిల్లర్లకు అన్యాయం చేస్తున్నారని, జిల్లాలో 153 రైస్ మిల్లులు ఉంటే అందులో 30 వరకు పారా బాయిల్డ్ మిల్లులు ఉన్నాయని, ప్రభుత్వ పాలసీ ప్రకారం రైతుల వద్ద సేకరించిన వడ్లలో 20 శాతం ఎఫ్‌సీఐకి పెట్టాల్సి ఉంటుందని, కానీ కొందరు అధికారులు శ్రీధర్‌గుప్తకు సహకరిస్తూ గత మూడు సంవత్సరాలుగా ఎఫ్‌సీఐకి పెట్టకుండా సీఎంఆర్‌కే పెట్టడానికి సహకరిస్తున్నారని అన్నారు. ఈ అవకాశాన్ని అదునుగా తీసుకొని రేషన్ బియ్యాన్ని ఒక గోదాం నిండా నింపి 60 కోట్ల రూపాయల వరి ధాన్యానికి బదులు ఆ రేషన్ బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వజూస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై తోటి రైస్‌మిల్లర్లు అందరూ జిల్లా అధ్యక్షునిగా తనకు ఫిర్యాదు చేస్తే తాను శ్రీధర్‌గుప్తను అడగడంతో తనపై కక్ష పెంచుకొని తనను, ఇంకో ఇద్దరు అధికారులను బీహార్ గ్యాంగ్‌లతో చంపిస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడన్నారు. 34 సంవత్సరాలుగా జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న నన్ను అసోసియేషన్‌కు సంబంధించిన లెక్కలు అడిగితే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని శ్రీధర్‌గుప్త బయట ప్రచారం చేస్తున్నాడని అన్నారు. వాస్తవానికి అసోసియేషన్‌కు సంబంధించిన లెక్కలు ప్రస్తుతం తనతో ఉన్న అన్ని ఏరియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులందరికీ లెక్కలు సరిగ్గా ఉన్నాయని తెలుసని, మెంబర్ కాని శ్రీధర్‌గుప్తకు లెక్కల గురించి అడిగే హక్కు లేదన్నారు. పలు మార్లు రీసైక్లింగ్ బియ్యం, ఇతరాత్ర తప్పుడు చేస్తూ నాలుగు సార్లు మిల్లులపై కేసులైనా ఇప్పటికీ బుద్ధి మారలేదని, మతి భ్రమించి శ్రీధర్‌గుప్త అలా మాట్లాడుతున్నాడని అన్నారు. ఈ విషయంపై 10 కోట్ల రూపాయల పరువు నష్టం దావా శ్రీధర్‌గుప్తపై వేయనున్నట్లు తెలిపారు. తాము మిల్లలను నడిపిస్తే లక్షలాది రూపాయల కరెంట్ బిల్లులు కడుతూ మిల్లులలో లేబర్‌లకు జీతాలు ఇస్తూ నడిపిస్తున్నామని, శ్రీధర్ గుప్త నడిపించే మిల్లుల్లో ఎగుమతి, దిగుమతికి హమాలీ వారికి తప్ప ఏనాడు కరెంట్ బిల్లు చెల్లించిన పాపాన పోలేదన్నారు. అసలు మిల్లే నడవని దానికి కరెంట్ బిల్లు ఎలా వస్తుందన్నారు. అతని ఆధ్వర్యంలో నడుస్తున్న మూడు మిల్లుల్లో 1800 టన్నుల ధాన్యాన్ని అధికారులు ఆ ఏరియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షుల సంతకాలు లేకుండానే అన్ని ధాన్యాన్ని ఎలా అప్పగించారని, ఆయన మిల్లుల్లో 30 లారీల కంటే ఎక్కువ వడ్లు ధాన్యం నిల్వ చేసుకునే అవకాశం లేదని, అలాంటిది ఈ ధాన్యమంతా ఏమైందని అధికారులు అడగడం లేదని అన్నారు. ఈ విషయంపై తాను న్యాయ పోరాటం చేయనున్నామని, ఇంతుముందు కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ఏరియా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, రమేష్‌చందర్, రాజేంద్రప్రసాద్, కొత్త శ్రీనివాస్, అశోక్, వెంకటేశం, బోనాల శ్రీనివాస్, వేణుగోపాల్, చందర్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రపాల్

# విద్యార్థులు వంద శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**వెల్దుర్తి, మార్చి18 ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని శ్రీ రాయారావు సరస్వతి ప్రభుత్వ కళాశాలను సందర్శించారు. ఈ సందరర్భంగా ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతన్న సరళిని పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌తో మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ధైర్యంగా ఉండే విధంగా సహకరించాలని సూచించారు. ప్రతి నెలలో రెండు సార్లు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. కళాశాల ప్రాంగణం చాలా చక్కగా ఉందని ఆయన కితాబిచ్చారు. అంనంతరం కేజీబీవీ బాలికల పాఠశాలను కలెక్టర్ రాజర్షిషా సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు రికార్డులను పరిశీలించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభను చాటి పదికి పది జీపీఏ సాధించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా చదువు విషయమై విద్యార్థులను ఎప్పటికప్పుడు వాకబు చేయాలని సూచించారు. పరీక్షా సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ప్రిన్సిపాల్ ఫాతిమాబీకి సూచించారు. పరీక్షల సమయంలో మండల ప్రత్యేకాధికారులు, ఇతర అధికారులతో మాట్లాడి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. జిల్లాలోని 31 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను కలెక్టర్ రాజర్షిషా తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.



పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

**జిల్లా పరిషత్ ఉన్నన పాఠశాలను సందర్శించిన డీఈవో రాధాకిషన్**

మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్ సందర్శించారు. ప్రస్తుతం పరీక్షల కాలం కావడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల విద్యాధికారి యాదగిరి, ప్రధానోపాధ్యాయులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు, తహశీల్దార్ నాగవర్ధన్, ఎంపీడీవో వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



నేలబారిన జొన్న పంట దృశ్యం

# వడగండ్ల వానతో పంటలకు నష్టం

**76 ఎకరాల్లో పంటలు-41ఎకరాల్లో హార్టికల్చర్‌కు నష్టం**
**గ్రామాల్లో పంటలను పరిశీలించిన ఏఈఓలు**

**న్యాల్‌కల్, మార్చి 18, ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు పండిస్తున్న పంటలు నేలకొరిగాయి. ఈ నెల 16న మధ్యాహ్నం ఈదురుగాలులతో, వడగండ్లతో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఆయా గ్రామాల్లో సాగవుతున్న జొన్న, బొప్పాయి, టమాల, మామిడి, ఉల్లిగడ్డ, మొక్కజొన్న తదితర పంటలు నేలకొరిగాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం మండల వ్యవసాయ విస్తీరణ అధికారులు వ్యవసాయ పంటలకు చేరుకుని నష్టపోయిన పంట వివరాలను సేకరించినట్లు మండల వ్యవసాయ అధికారిణి లావణ్య వివరించారు. ఏఓ లావణ్య కథనం ప్రకారం... మండలంలోని 19 గ్రామాల్లో అకాల వర్షాలతో పంటలకు నష్టం వాటిల్లిందని, శనివారం ఆయా గ్రామాల్లో ఏఈఓలు నష్టపోయిన పంట వివరాలను సేకరించినట్లు పేర్కొన్నారు.57 మంది రైతులు సాగు చేస్తున్న 76 ఎకరాల్లోని జొన్న, శనగ, మొక్కజొన్న, ఉల్లిగ డ్డ తదితర పంటలు, 41 ఎకరాల్లోని హార్టికల్చర్ పంటలైన టమాట, బొప్పాయి, మామిడి తదితర పంటలు నీటిపాలయినట్లు వివరించారు. ఇదిలా ఉండగా పలు గ్రామాల్లో చెట్లు నేలకొరిగాయి.

## బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజీనామా

**-ఇచ్చిన హామీని నెరవేర్చని మంత్రి**
**-నేడు గజ్వేల్‌లో రిలే నిరాహారదీక్ష**



విలేకరులతో మాట్లాడుతున్న పార్థసారధిరాజు

**గజ్వేల్, మార్చి 18 (ప్రభాతవార్త):**

మంత్రి హరీష్‌రావు గజ్వేల్‌కు నూతన సబ్‌కోర్టు నిర్మాణం కొరకు హామీ ఇచ్చి నెరవేర్చకపోవడంతో దీనికి నిరసనగా గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి పార్థసారధిరాజు, అతని కార్యవర్గం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నియోజకవర్గంలో సబ్‌కోర్టు నిర్మాణం కొరకు గతంలో నెల రోజులు కోర్టు ప్రాంగణంలో రిలే నిరాహారదీక్షలు, నిరసనలు చేశామని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ విషయం మంత్రి దృష్టికి తీసుకెళ్ళగా మంత్రి హరీష్‌రావు త్వరలోనే గజ్వేల్‌కు సబ్‌కోర్టు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తామని చెప్పి సిద్దిపేటలో సబ్‌కోర్టు ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. సిద్దిపేటలో సబ్‌కోర్టును ప్రారంభిస్తే గజ్వేల్‌కు సబ్‌కోర్టు వచ్చే అవకాశం పూర్తిగా లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే న్యాయ వ్యవస్థ అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. నేడు కోర్టు ప్రాంగణంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేస్తామని, సబ్‌కోర్టు వచ్చేంత వరకు తమ పోరాటం ఇలాగే కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బార్ అసోసియేషన్ నాయకులు ఎన్నెల్లి స్వామి, నర్సింహ్మాచారి, నరేష్‌చారి, భాస్కర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ నక్షత్ర విశేష పూజలు

**వర్గల్, మార్చి 18 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో అనుబంధంగా ఉన్న శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి క్షేత్రంలో శ్రావణ నక్షత్ర విశేష పూజలు శనివారం వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శ్రావణ నక్షత్ర మాసోత్సవానికి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా క్షేత్రంలో శ్రీదేవి భూదేవి సహిత కల్యాణ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, విద్యార్థులచే లక్ష పుష్పార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి మాట్లాడుతూ శ్రావణ నక్షత్రం సందర్భంగా వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న వేద విద్యార్థులు

# రైతులకు కన్నీళ్ళు మిగిలించిన వడగళ్లు



పాడైపోయిన టమాట క్యబేజి పంట



పంటపొలంలో వడగళ్ళు

**మర్పల్లి మార్చి 18 ప్రభాతవార్త :**
ములిగే నక్కపై తాటికాయ పడ్డట్లు కష్టాల రైతులకు నష్టాలు కష్టాలు కన్నీళ్ళు మిగులుతున్నాయి. పుడమి తల్లిని నమ్ముకొని వానకు తడసి ఎండకు ఎండి కష్టపడి పండించిన పంటకుప్రకృతి వైపరీత్యాలు రైతులను వెంటాడుతునే ఉన్నాయి. గురువారం నాడు మర్పల్లి మండలంలోని కొత్లాపూర్ సిరిపూరం వీర్లపల్లి పంచలింగాల్ గ్రామాలో అకాల వడగండ్ల వాన కురువడంతో చేతికి అందివస్తున్న పంటలు పూర్తిగా నష్టపోయి రైతులకు కన్నీళ్ళు మిగిలించాయి. మొక్కజోన్న జోన్న టమాట క్యాబేజి మిర్చి ఉల్లిగడ్డ పంటలు వందశాతం నష్టపోయాయి. మామిడి బొపాయి కాయలు రాలిపోయాయి. వడగండ్లకు చెట్ల ఆకులు సైతం రాలిపోయాయి .చింతచెట్లకు తెంపని చింతపండు రాలి పోయింది. మర్పల్లి మోమిన్‌పేట్ మండలాల్లో సుమారు 2000ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు శుక్రవారం రాత్రి బారి వర్షం కురువగా శనివారం నాడు మండలలోమరోమారు వడగళ్ళ వానకురి చింది వందశాతం పంట నష్ట పరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## బోడుప్పల్‌లో ఆమరణ దీక్షకు దిగిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు



వక్ఫ్‌బోర్డు బాధితుల తరపున ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్న బిజెపి, కాంగ్రెస్ నాయకులు

**బోడుప్పల్, మార్చి 18 (ప్రభాతవార్త):**
బోడుప్పల్‌లో వక్ఫ్‌బోర్డు బాధితుల తరపున బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. బిజెపి బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, 14వ డివిజన్ కార్పోరేటర్ కుంభం అనిల్ కుమాం రెడ్డి, 15వ డివిజన్ కాంగ్రెస్ కార్పోరేటర్ కొత్త దుర్గమ్మ శనివారం ఉదయం మున్సిపల్ కార్పో రేషన్ కార్యాలయం ఎదురుగా ఆమరణ నిరా హార దీక్ష ప్రారంభించారు. బిజెపి రాష్ట్ర నాయ కుడు కొంపల్లి మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రాసాల నర్సింగరావు, కాంగ్రెస్ బి బ్లాక్ కార్య దర్శి కొత్త కిషోర్‌గౌడ్, స్థానిక నాయకులు మ ధుసూదన్‌రెడ్డి, పోగుల వీరారెడ్డి, దేవరకొండ వెంకటాచారి, ఏర్పుల మహేష్, వెంకటేష్ తదితరులు దీక్షలో కూర్చునే వారి కి పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డు బాధితుల జెఎసి కన్వీనర్ మాట్లాడుతూ సుమారు 6వేల మంది ప్లాట్, ఇళ్ల యజమానుల తరపున గత 20 రోజులుగా బోడుప్పల్‌లోని గాంధీ విగ్రహం సాక్షిగా రిలే నిరాహార దీక్షలు చేపట్టినా ప్రభుత్వం నుండి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20, 30 సంవత్సరాల క్రితం నుండి స్థానిక సంస్థల నుండి ఇళ్ల నిర్మాణానికి అనుమతులు తీసుకొని నిర్మించుకున్న ఇళ్లకు, ప్లాట్లకు మూడు సంవత్సరాల నుండి రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో 6వేల కుటుంబాల వారు రోడ్డున పడ్డారని అన్నారు. లక్షలాది రూపాయలతో కొనుగోలు చేసిన ఇళ్లను అవసరానికి అమ్ముకోలేనిపరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డితోపాటు ఘట్‌కేసర్ మధురానగర్‌లోని వక్ఫ్‌బోర్డు బాధితులు బోడుప్పల్ వక్ఫ్‌బోర్డు బాధితులకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది వక్ఫ్‌బోర్డు బాధితులు పాల్గొన్నారు.

### పెళ్లి కోసం ఆర్థిక సహాయం

**సదాశివపేట, మార్చి 18, ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండల తెర్పోల్ గ్రామానికి చెందిన నిరుపేద వివాహానికి శనివారం ఆర్థిక సహాయం అందచేశారు. గ్రామానికి చెందిన అమ్మయికి తల్లిదండ్రులు లేకపోవడంతో బిఆర్ఎస్ నేత పులిమామిడి రాజును ఆర్థిక సహాయం కోరగా స్పందించిన రాజు పిఎంఆర్ యువసేన నాయకులతో పిఎంఆర్ యువసేన నాయకులు అనిల్ చే పేదల వివాహానికి ఆర్థిక సహాయం చేశారు.

## కంగ్టిలో విద్యార్థులతో వంట పనులు



విద్యార్థులతో వంట పనులు చేయిస్తున్న దృశ్యం

**కంగ్టి, మార్చి 18, ప్రభాతవార్త:** క్రమ శిక్షణతో విద్యను ఆందుకోవాల్సిన వయసులో చిన్నరులతో అధికారులు వంట పనులు చేయిస్తున్న పట్టించుకునే నాథులు కరువయ్యారని చెప్పవచ్చు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం చేయుత అందించాలని అధికారులకు ఆదేశిస్తున్నా ఆ అధికారులే బాలలో పాఠశాలలో పనులు చేయించడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...మండల కేంద్రమైన కంగ్టిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే వంట పనులు చేయిస్తున్నా ప్రధానోపాధ్యాయులు పట్టించు కోకపోవడం విస్మయాన్ని కల్గిస్తోంది. మధ్యాహ్నం భోజన వంటలను ఏర్పాటు చేసేందుకు మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఉండనే ఉంటారు. నిర్వాహకులతో కాకుండా విద్యను ఆర్జించాల్సిన విద్యార్థులచే వంట పనులు చేయిస్తుండటం శోచనీయమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఎంపిడిఓ ముందే విద్యార్థుల పనులు...**

గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించేందుకు ఎంపిడిఓ వెళ్లగా విద్యార్థులు తరగతి గదుల్లో కాకుండా వంట గదుల్లో కత్తులు పట్టుకుని కూరగాయలు తరుమతూ కానవచ్చారు. తరగతి గదుల్లో చదువుకోవాల్సిన విద్యార్థులు వంట గదిలో కూరగాయలు తరుముతూ కానవచ్చినా ఎంపిడిఓ అందుకు అడ్డుచెప్పకపోవడం గమనార్హం.

## నత్తనడకగా అభివృద్ధి పనులు

**నర్సాపూర్, మార్చి 18.ప్రభాతవార్త:.**
నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6 వ మరియు 7 వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులు నత్తనడకగా సాగుతున్నాయని మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్ అన్నారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నర్సాపూర్ వచ్చిన సందర్భంగా ఆయన నర్సాపూర్ మున్సిఫల్ అభివృద్ధికి గాను 25 కోట్లు నిధులు కేటాయించిన విషయం తెల్సిందే. ఈ నిధులు పట్టణంలో ఇతర అభివృద్ధి పనులకు కేటాయించగా ఒక్కో వార్డుకు 50 లక్షల నిదులు కేటాయించారని తెలిపారు.వార్డులకు కేటాయించిన నిధులతో ఆ వార్డులో సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు తదితర పనులు చేయవల్సి ఉంటుంది. కాగా మున్సిపల్ లోని 6 వ వార్డులో ఇంతవరకు 50 లక్షల నిదులకు గాను కేవలం 10 లక్షల వరకు పనులు జరిగాయని తెలిపారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఈ పనుల్లో జాప్యం జరుగుతుందన్నారు. దీంతో వార్డుల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఈ పనులు సదరు కాంట్రక్టర్ కు సాధ్యం కాకపోతే సబ్ కాంట్రాక్టర్ కు ఇచ్చి పనులు చేయించాలన్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి 6 మరియు 7 వార్డుల్లో సిసి రోడ్లు, మురికి కాలువ ల నిర్మాణ పనులు ప్రారంభించి పనులను వెంటనే పూర్తి చేయాలని నర్సాపూర్ మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్ కోరారు. ఈసమయంలో మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్ తో పాటు కాలనీ వాసులు తదితరులున్నారు.

**అల్ట్రిగ్రీన్ అవుట్‌లెట్**

దేశంలో అతిపెద్ద విద్యుత్ వాహనాల తయారీ విక్రయ సంస్థల్లో ఒకటైన అల్ట్రిగ్రీన్ రాష్ట్రంలో తన వ్యాపారాన్ని శరవేగంగా విస్తరిస్తున్నది. అప్పటికే హైదరాబాద్‌లో రిటైల్ అవుట్‌లెట్‌ను ప్రారంభించిన సంస్థ తాజాగా వరంగల్‌లో తొలి రిటైల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను నెలకొల్పింది. సంస్థకు ఇది 24వ అవుట్‌లెట్ కావడం విశేషం. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్ సీఈవో అమితాబ్ శరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని వరంగల్‌లో తాజాగా అవుట్‌లెట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు.

### అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**నర్సాపూర్, మార్చి 18.ప్రభాతవార్త:.**
నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి శబరిమల్లె వెళ్లి అక్కడ శ్రీ అయ్యప్పస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అయ్యప్పస్వామిని వేడుకున్నారు. అంతేగాక నర్సాపూర్ పట్టణ సమీపంలో నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం అయ్యప్ప స్వామి దీవెనలతో త్వరగా పూర్తి కావాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆ అయ్యప్ప స్వామిని కోరుకున్నారు. ఈ సమయంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వెంట ప్రతాప్‌రెడ్డి ,మనోహర్, అంజిరెడ్డి,సుభాష్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌గౌడ్ తదితరులున్నారు.

**రెడ్మీ స్మార్ట్‌ఫైర్ టీవీని విడుదల**

షావోమీ ఇండియా వినియోగదారుల కోసం స్మార్ట్ టీవీవీక్షణ అనుభవాలను పునరావిష్కరించడమే లక్ష్యంగా రెడ్మీ స్మార్ట్‌ఫైర్ టీవీని విడుదల చేసింది. సౌకర్యవంతమైన స్ట్రీమింగ్ అనుభవాలను అందించే రీతిలో అంతర్గతంగా నిర్మించిన ఫైర్ టీవీతో పిక్చర్ ఇంజిల్ డాల్బీ ఆడియోను తమ శ్రేణిలో అత్యుత్తమ వినోద అనుభవాలను అందించేందుకు తీర్చిది ద్దబడిందని సంస్థ ప్రకటించింది.

# రుణాలు సకాలంలో చెల్లించాలి

**- మండల సహకార సంఘం చైర్మన్ రాంచంద్రారెడ్డి**



బంట్వారం మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న సహకార సంఘం చైర్మన్ రాంచెంద్రరెడ్డి

**కోట్‌పల్లి, మార్చి 18 ప్రభాతవార్త :**
రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చేల్లిస్తే ఇతర బ్యాంకుల మాదిరిగానే వడ్డీ తిరిగి వస్తుందని బంట్వారం మండల సహకార సంఘం చైర్మన్ రాంచెంద్రరెడ్డి అన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా సమావేశంలో భాగంగా గత ఆరు మాసలుగా జరిగిన లావాదేవిలు తదితర అంశాలను సమావేశంలో ఎజెండాను సీఈఓ బ్రహ్మం చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ రాంచెంద్రరెడ్డి మాట్లాడుతూ. రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. మండల కేంద్రంలో సహకార సంఘం కార్యాలయం సర్వసభ్య సమావేశం అనేది రైతుల కోసం ఏర్పాడిందన్నారు. సంఘం పట్ల రైతులు చాలా అపోహలతో ఉన్నారని రైతులు సకాలంలో తీసుకున్న రుణాలు చేల్లిస్తే ఇతర బ్యాంకుల మాదిరిగానే వడ్డీ తిరిగి వస్తుందన్నారు. ఆ విషయం తెలియకపోవడంతో ఎంతో మంది రైతులు తీవ్రంగా నష్ట పోవడం జరుగుతుందన్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ. రుణాల మంజురులో ఎక్కువ అలస్యం కావడంతో పాటు మండల కేంద్రానికి గోదమును మంజురైన ఇప్పటి వరకు దాని ప్రస్తావన సమావేశంలో జరిగినప్పుడు మాత్రమే గుర్తు చేయడం జరుగుతుందన్నారు. ఇది పునరావృతం కాకుండా రైతులకు సకాలంలో లోన్ వచ్చేలా చూస్తామన్నారు. మండల కేంద్రంలో వీలైనంత త్వరగా నిర్మించి రైతుల కష్టాలు తీర్చేందుకు కృషి చేసేందుకు తమ సహకారం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మండల సహకార వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాములుయాదవ్, రైతుబంధు అధ్యక్షులు ఖాజా పాష,డైరెక్టర్లు సుదర్శన్‌రెడ్డి,మధుసుధన్‌రెడ్డి,లక్ష్మి,రత్నమ్మ, సేవ్యానాయక్, లక్ష్మయ్య,బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్,నర్సింహరెడ్డి, బల్వంత్‌రెడ్డి, పెంటయ్య,చందుపాష,బ్యాంకు అసిస్టెంట్ శ్రీనివాస్,నర్సిములు, నరేంద్ర, నరేష్, విశ్వనందం,నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్రలో రేవంత్‌రెడ్డితో మ్యాడం బాలకృష్ణ, సుప్రభాతరావు

## కదం తొక్కుతూ.. కామారెడ్డికి బయల్దేరిన మెదక్ కాంగ్రెస్ నేతలు

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి18 ప్రభాతవార్త:**
మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు గ్రూప్ రాజకీయాలను పక్కనబెడుతూ ఒక్కటిగా కదులుతున్నారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇద్దరు పీసీసీ ప్రతినిధులను కాంగ్రెస్ అధిష్టానం నియమించగా వారిద్దరూ జోడో యాత్రకు జోడి కట్టారు. కార్యకర్తలను సమీకరిస్తూ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నిర్వహిసున్తన్న పాదయాత్రలకు తరలి వెళ్తున్నారు. మొన్న నిర్మల్‌లో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కతో కలిసి నడిచిన నేతలు శనివారం కామారెడ్డిలో జరిగే పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రకు కదిలి వెళ్లారు. పీసీసీ ప్రతినిధులు చౌదరి సుప్రభాత్‌రావు, మ్యాడం బాలకృష్ణలను అనుసరిస్తూ అసెంబ్లీ నియోజకవర్గంలోని కార్యకర్తలంతా ఏకమవుతున్నారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కార్యకర్తలు హాత్‌సే హాత్ జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సమాయత్తమవుతున్నారని పీసీసీ సభ్యులు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాలను పీసీసీ అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లారు. కామారెడ్డికి బయల్దేరిన నేతల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, హఫీజ్ మొల్సబ్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు ఆవుల గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ ప్రసాద్, హవేళిఘనపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, అక్బర్ భాయ్, రాంచంద్రం, రామాయంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్, హవేళిఘనపూర్ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్, రామాయంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముసుకుల శ్రీకాంత్‌రెడ్డి, రమేష్, వెంకటేష్, భీమాగౌడ్, వెంకట్‌రాములు, శ్రీనివాస్‌గౌడ్, అశోక్, సల్మాన్, నవీన్ చౌదరి తదితరులు ఉన్నారు.

## దామగుండంలో అంగరంగ వైభవంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం



దామగుండంలో జరిగిన శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

**పూడూరు, మార్చి 18, ప్రభాతవార్త ;**
పూడూరు మండల కేంద్రం సమీనంలో వెలసిన దామగుండం శ్రీ రామలింగేశ్వ రాలయంలో పార్వతీ రామలింగేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.దామగుండం రామలింగేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి వేదపండితుల మంత్రోత్సరణలు,భాజా భజంత్రీల మధ్య పార్వతీ రామలింగేశ్వరుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు రంగారెడ్డి,వికారాబాద్,మహబూబ్ నగర్ జిల్లాలలోని గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ స్వామివారి ఊరేగింపులో భాగంగా రథోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈసందర్భంగా భక్తులు స్వామివారి రథాన్ని లాగేందుకు తండోప తండాలుగా చేరుకున్నారు.గ్రామస్తులు అడుగడుగునా కొబ్బరికాయలు,గుమ్మడి కాయలు కొడుతూ,దండకాలు వేస్తూ స్వామి వారికి స్వాగతం పలుకుతూ గ్రామంలోని వీధులన్ని కలియతిప్పారు.రాత్రి సమయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీరాకంచెర్ల వెంకట దాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.శనివారం ఉదయం బిల్వాపుష్పార్చన,రాత్రి దోపోత్సవము కార్యక్రమాలు జరిగాయి.దీంతో ఆలయం ఆవరణం అంతా శివనామ స్మరణతో మార్మోగింది.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అత్తెల్లి చెంద్రశేఖర్,సర్పంచ్ నవ్యా నర్సింహ్మారెడ్డి,ఎంపిపి మల్లేశం, జడ్పిటిసి మేఘమాల,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎండి అజారుద్దీన్,రాకంచెర్ల దేవస్థానం చైర్మన్ జాజుల నర్సింహ్మ,ఉప సర్పంచ్ రాజేందర్,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి,నాయకులు హరీశ్వర్‌రెడ్డి,అనంతరాములు తదితరులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.ఆదివారం ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకము,సహస్ర పుష్పార్చన, సోమవారం ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకము,10;30 నిమిషాలకు చక్ర తీర్థము కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఇట్టి కార్యక్రమాలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.



వడగండ్ల వానతో నేలరాలిన పంటలను పరిశీలిస్తున్న టిపిసిసి నేత నరోత్తం దృశ్యం

## నేటబారిన పంటలను పరిశీలించిన టిపిసిసి నేత

**-రైతులను ఆదుకోవాలని నరోత్తం డిమాండ్**

**జహీరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ఈదురు గాలులతో ఇటీవల భారీగా కురిసిన వడగండ్ల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టిపిసిసి నేత వై నరోత్తం డిమాండ్ చేశారు. శనివారం నష్టపోయిన పంటలను పరిశీలించిన సందర్భంగా నరోత్తం మాట్లాడుతూ ఇటీవల కురిసన వర్షాలతో నియోజకవర్గంలోని కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో రైతులు పండిస్తున్న మొక్కజొన్న, గోదుమ, జొన్న, బొప్పయి, మామిడి, పుచ్చకాయ, మిర్చి, ఉల్లి, వెల్లుల్లి, అరటి పంటలను పూర్తిగా నేలబారియనట్లు వివరించారు. చేతికి అందివస్తున్న పంటలను నీటిపాలవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో వేయి ఎకరాలకు పైగా పంటలు నష్టపోయియన్నారు. కోహీర్ మండలంలోని బడంపేట గ్రామంలో ఇంటిపైన కప్పిన రేకులు పతంగుల్లా ఎగిరిపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలతో నస్టాలకు లోనయిన రైతులను ప్రభుత్వం వంటనే ఆదుకోవాలని నరోత్తం డిమాండ్ చేశారు. నరోత్తం వెంట కాంగ్రెస్ నాయకులు మైనోద్దిన్, మహ్మద్ యుసూఫ్, దయానంద్ పాటిల్, సుధాకర్, బాల్‌రాజ్, రాచన్న, శ్రీపాల్, ప్రతాప్, రమేష్, అలిమోద్దీన్, యం నర్సింలు, మ్యాతరి భూమయ్య, జి జగన్న, బాబు పటేల్, మ్యాతరి అశోక్, ఎల్లప్ప, మిట్ట ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# మంతన్‌గౌరెల్లి ప్రకృతి విపత్తు తక్షణ సాయం అందేనా?

**-పైలెట్ పథకం ద్వారా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను తక్షణమే మంజూరు చేయాలి**



వడగండ్ల దెబ్బకు గాయపడిన భాదితులు

**యాచారం, మార్చి 18 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి గ్రామంలో ఆకస్మికంగా గతంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన అకాల వర్షాలకు చెల్లా చెదురైన జీవితాలను ఆదుకునే నాధుడే కరువయ్యారు. అన్ని పార్టీల నాయకులు ఎంతో మంది భారీ ఎత్తున వచ్చి ఇల్లు ఇల్లు తిరిగి తమ తమ రాజకీయ పబ్బం గడుపుకున్నారే తప్ప అందులో నిస్వార్థంతో సొంత నిధులతో కనీసం ఎవరికీ సాయం చేయాలనే ఆలోచన రాకపోవడం, ఎటువంటి సహాయ సహకారాలు అందించకపోవడం దురదృష్టకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడగండ్ల వర్షానికి రేకుల ఇండ్ల పైకప్పు అక్కడక్కడ పగిలిపోవడంతో శుక్రవారం కురిసిన వర్షానికి వారికి ఇంకా తీరని కష్టంగా మారింది. డబ్బున్న వారు కొందరు తక్షణమే వారి ఇంటి పైకప్పుపైన కవర్లు కప్పుకున్నారు. ఎంతో మంది మహానుభావులు వచ్చినా కూడా వారికి తక్షణమే ఇంటి పైకప్పు కవర్లు పంచలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవిన్యూ అధికారులు కూడా తక్షణమే భాదితులకు బియ్యం అందిస్తామని ప్రకటించి నేటికీ పంపిణీ చేయలేదని భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురవడంతో ఇళ్లల్లో రాళ్ళ పడిపోవడంతో ఆహార పదార్థాలన్నీ పాడైపోయాయని, ఇట్టి పరిస్థితుల్లో అధికారులు, ప్రభుత్వం ప్రాథమిక సహాయం అందించాల్సి ఉండగా అందుకు భిన్నంగా ఎవరూ తమను పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. పరిహారం వచ్చేదెన్నడో చచ్చేదెన్నడో అన్న చందంగా ప్రస్తుత పరిస్థితి నెలకొందని భాదితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది నాయకులు తమ స్వంత నిధులతో కవర్లు, ప్రాథమిక అవసరాలు అందించడానికి సిద్దంగా ఉన్నా ప్రోటోకాల్ అడ్డు వస్తుందని వారు నిస్సహాయ స్థితిలో ఉండిపోయారని చెప్పుకుంటున్నారు. గ్రామాన్ని పైలెట్ పథకం ద్వారా తీసుకుని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం కింద తక్షణమే సాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

### కొత్తకుంటతండాలో ఎన్ఆర్ఈజిఎస్ పనులు

**ఆమనగల్లు, మార్చి18, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం కొత్తకుంటతండాలో శనివారం ఎన్ఆర్ఈజిఎస్ పనులు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ కేతావత్ శోభచందునాయక్ పనులను ప్రారంభించగా 36 మంది కూలీలు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన కేతావత్ తావుర్య వ్యవసాయ పొలంలో ఉన్న ఎత్తు ఫలాలను చదును చేసి సాగుకు అనుకూలంగా తీర్చిదిద్దడానికి కూలీలు శ్రమించారు. కాగా ఈసంధర్భంగా సర్పంచ్ కేతావత్ శోభచందునాయక్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజిఎస్‌తో లభిస్తున్న పనులను అర్హులైన కూలీలు సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. పనులు జరుగుతున్న ప్రాంతంలో కూలీలకు కావలసిన వసతులు కల్పించాలని, వేసవి నేపథ్యంలో ఎండ తీవ్రత, వడదెబ్బకు గురికాకుండా కూలీలు పలు జాగ్రత్తలు పాటించాలని, శుద్ది జలాలు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో మేట్ లాలునాయక్, పంచాయతీ సెక్రటరీ శ్రీను, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపిటీసీ చందునాయక్ ఉన్నారు.



కూలీకి తట్ట ఎత్తి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కేతావత్ శోభచందు నాయక్

### పూడూరు మండలంలో కురిసిన ఓ మోస్తరు వర్షం

**పూడూరు, మార్చి 18, ప్రభాతవార్త :**
పూడూరు మండలం పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది.తుపాను ప్రభావంతో గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం పడింది.దీంతో రోడ్లకు ఇరువైపుల ఉన్న గుంతలతోపాటు అక్కడక్కడ పంట పొలాలు నీటి కుంటలుగా తలపిస్తున్నాయి.వచ్చే మూడు,నాల్గు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు ఉన్నట్లు వాతారణశాఖ వెల్లడించడంతో వీదురు గాలులు,వడగళ్లతో కూడిన వార్షాలు కురుస్తే పంటలు దెబ్బతింటాయేమోనని పలువురు మామిడి, కూరగాయల పంటలు సాగుచేసే రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం కూడా ఆకాశం మేఘావృతమై ఉంది.

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

**కొడంగల్ రూరల్, మార్చి 18 (ప్రభాతవార్త) :**
కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన నీటూర్ మొగులప్ప రెండో కుమారుడు పాపయ్య ప్రమాదవశాత్తు శుక్రవారం రాత్రి కింద పడటంతో తలకు గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అంత్యక్రియల కోసం రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గాంధీనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవత విగ్రహాల ప్రతిష్టాపన

**మూడవ రోజు ముగిసిన కార్యక్రమాలు**

**కొండపాక, మార్చి 18, ప్రభాతవార్త**
లకుడారం గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న పరమేశ్వర, నందీశ్వర, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి సమేత నవగ్రహ విగ్రహ ప్రతిష్టా మహోత్సవ మహాశక్తి యాగం, ఛండీయాగం, పూర్ణాహుతి హోమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఛండీయాగ హోమంలో 60 మంది దంపతులు పాల్గొన్నారు. పూర్ణాహుతితో కార్యక్రమాలను ముగించారు. గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు మేర్గోజు సాయికుమరాచార్యుల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎన్ఆర్ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొల సద్గుణ రవీందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, కొండపాక సర్పంచ్ చిట్టి మాధురి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మిట్లాడుతూ యజ్ఞయాగాలు చేయడంవల్ల సంవృద్ధిగా వర్షాలుపడి పంటలు పండి సుభిక్షంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సర్పంచులు బచ్చలి మహిపాల్, కొల శ్రీనివాస్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కొట్టాల యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న రాగుల రాజు

## పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం

**జగదేవ్‌పూర్, మార్చి 18 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండలకేంద్రానికి చెందిన దండె ఉపేందర్ కూతురు రచన వివాహం శనివారం జరుగగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, బిసి సేవారత్న అవార్డు గ్రహీత రాగుల రాజు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన చిన్ననాటి మిత్రుని కూతురు వివాహం జరుగుతుండడంతో తనవంతు సహాయంగా రూ.10వేలు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా ముదిరాజ్ పేద ఆడపడుచుల వివాహాలకు తనవంతు సహాయం అందిస్తున్నామని తెలిపారు. బాల్‌రాజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**మర్కుక్, మార్చి 18 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన లెంకల బాలు ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు, సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్య ముదిరాజ్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు నావంతుగా సహాయం చేస్తూ అండగా ఉం టానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు మురళి, నాయకులు అజయ్, నర్సింలు, కొట్టాల మహేష్ ఉన్నారు.

## స్కూల్స్ యాజమాన్య కార్యవర్గం ఎన్నిక

**రామాయంపేట, మార్చి 18, ప్రభాతవార్త :** రామాయంపేట, నిజాంపేట మండలాలలోని స్కూల్స్ యాజమాన్యాల సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని శనివారం వివేకానంద విద్యాలయంలో ఎన్నుకున్నారు. ఇందులో బాగంగా స్కూల్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎ.రామ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎ.భాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా వై.మోహన్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్కూల్స్ కరస్పాండెంట్స్ నర్సింలు, జితేందర్‌రెడ్డి, అజ్మేన్, శ్యామ్, వెంకటేశ్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెమెట్టెలు అందజేత



పుస్తెమెట్టెలను అందజేస్తున్న గ్రామ సర్పంచ్ స్వామి

**రాయపోల్, మార్చి 18 ప్రభాతవార్త**
గ్రామ ప్రజలకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని గ్రామ సర్పంచ్ రామెళ్ల స్వామి అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని ముంగీస్‌పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం పుల్ల రాజయ్య కవితల కుమార్తె శ్రావణి వివాహానికి గ్రామ సర్పంచ్ స్వామి పుస్తె మెట్టెలను శనివారం అందజేసారు. హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివలింగం, ఉప సర్పంచ్ కిష్టయ్య, వార్డు సభ్యులు నర్సయ్య, బాల మ్మరాజేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు రవికుమార్, గ్రామ సెక్రటరీ సంతోష్‌కుమార్, నాయకులు భూపాతిరావు, నారాయణ రావు, కిష్టయ్య, స్వామి, సత్యనారాయణ, పెంటయ్య, మహిపాల్, రాజు, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కంగ్టి, మార్చి 18, ప్రభాతవార్త:** మండలంలోని చాప్టా(కె) గ్రామంలో శనివారం జరిగిన వివాహ వేడుకల్లో నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి చెందిన గైని మారుతి కుమారుడు సాయిరాం వివాహం అంబికతో ఘనంగా జరిపించారు. పెళ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## నిమిషం అలస్యం నిబంధనతో పరీక్ష రాయలేకపోయిన విద్యార్థులు

**సిద్దిపేట రూరల్, మార్చి 18, ప్రభాతవార్త :**
నిమిషం అలస్యం నిబంధనలతో ఇద్దరు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పట్టణానికి చెందిన సీఈసీ, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షా సమయంలోపే పరీక్ష కేంద్రానికి వచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ పరీక్షా కేంద్రంలోని సిబ్బంది అలస్యంగా వచ్చారని పరీక్షా కేంద్రం వెలుపలికి పంపినట్లు తెలిపారు. ఎంపీసీ విద్యార్థి అభిషేక్ పరీక్షా కేంద్రంలోకి వెళ్లి ఓఎంఆర్ షీట్‌పై కాల్ నెంబర్, బుక్ లేట్‌పై వివరాలు రాసిన తర్వాత పరీక్ష హాల్ నుంచి బయటికి పంపినట్లు విద్యార్థి అరోపించారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు పరీక్షా కేంద్రానికి చేరుకోని సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.

## మైనార్టీ రుణాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

**సదాశివపేట, మార్చి 18, ప్రభాతవార్త:** సదాశివపేట పురపాలక సంగం పరిధిలో గల మైనార్టీ ప్రజలకు మైనారిటీ రుణాల కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పురపాలక సంఘం కార్యాలయంలోని మెప్మా విభాగంలో ఈ నెల 22వ తారీఖులోగా తమ దరఖాస్తులను అందచేయాలని సూచించారు.

## నూతన ఎస్ఐగా ప్రవీణ్‌రాజ్

**బెజ్జంకి, మార్చి 18, ప్రభాతవార్త :** మండల నూతన ఎస్ఐగా ఎం. ప్రవీణ్ రాజ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ నుంచి బెజ్జంకి మండలానికి బదిలీపై వచ్చారు. ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపోగు మహేందర్‌ను కమిషనరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.

## మైనార్టీ రుణల కోసం ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

**దుబ్బాక, మార్చి 18, ప్రభాతవార్త :** దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో శనివారం దుబ్బాక మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డి అధ్వర్యంలో మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు దుబ్బాక యూనియన్ బ్యాంక్ మేనేజర్ మనోజ్‌రావి, ఎస్‌బిఐ మేనేజర్ అజయ్‌కుమార్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని రెండు యూనిట్లకు 278 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 150 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

## బ్యాంక్ లోన్ అదాలత్‌లో 9 కేసులు పరిష్కారం

**జహీరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బ్యాంక్ లోక్ అదాలత్‌లో 9 కేసులు పరిష్కారం అయినట్లు సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటి చైర్మన్ కె సూరి కృష్ణ తెలిపారు. పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 8లక్షల 97వేల 5వందల రూపాయలు వసులు అయినట్లు వివరించారు.



నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామపెద్దలు

## ఘనంగా శివ పంచాయతన హనుమాన్,నవ గ్రహాలకు పూజలు

**కౌడిపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శివ పంచాతయన హన్మాన్, నవ గ్రహలుకు శనివారం నాడు గ్రామ పురోహితులు డాక్టర్ గంటంబోట్ల రవి ప్రసాద్ శర్మ వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌడిపల్లి మండల శివ స్వాములు గురుస్వామి డాక్టర రాములు, గ్రామ పెద్దలు రాయగరి, చిన్న బెంది రవిగౌడుల దంపతుల చేత శ్రీశివ పంచాయతన హన్మాన్ దేవతలకు పంచామృతాభిషేకాలు నిర్వహించ, నవగ్రహాలకు జలాభిషేకం చేసి ప్రత్యే క పూజలు జరిపించి, తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశాను. ఈ కార్యక్రమంలో వీరితోపాటు గౌండ్ల భిక్షపతి, గౌండ్ల కృష్ణగౌడు, కౌడిపల్లి, చిలిపిచెడ్, కోల్చారం కెమిస్ట్ అండ డ్రగిస్ట్ అసోషియన్ అధ్యక్షు లు పొన్నం మనోహర్ గౌడు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శీతలామాత సహిత రేణుకాంబ ప్రతిష్ఠా మహోత్సవం



ఆలయాలో విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో హోమం చేస్తున్న దృశ్యం

**కౌడిపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కంచెన్‌పల్లి గ్రామంలో పట్లోరి ఫౌండేషన్ చైర్మెన్, ఎన్ఆర్ఐ పట్లోరి బాలకిషన్ రావు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తన సొంత డబ్బులతో నూతనంగా నిర్మించిన శ్రీ శీతలామాత సహిత రేణుకాంబ, పోచమ్మ ప్రతిష్ఠా మహోత్సవంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండవ రోజైన శనివారం నాడు దేశాయిపేట రాజమౌళి శర్మ వైదిక నిర్వహణలో గ్రామ పురోహితు దేశాయిపేట మెట్టు రామ శర్మ వేద మంత్రాల నడుమ ఎన్ఆర్ఐ బాలకిషన్ రావు కుటుంబ సభ్యుల చేతుల మీదుదా హోమం, దేవతా ఆహ్వానం, ఆవాహిత దేవా హవనములు, మూలమంత్రహవనం, రుద్ర చండిహోవనం, దేవతా మూర్తులకు ధాన్యాధివాసం, సాయంత్రం అన్నాధివాస, పుష్పాధివాస, ఫలధివాస, శయ్యాధివాసములు, రాజోపచార పూజ, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు అత్యాంత్య వైభవంగా నిర్వహించారు. నేడు విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం వేద బ్రహ్మణులచేత ఘనంగా నిర్వహించబతున్నందున భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయ వంతం చేయాలని ఎన్ఆర్ఐ విజ్ఞప్తి చేశారు. ఎంపిటీసీ శివకుమార్ యాదవ్, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రావు, అంకం ఆంజనేయులు, చాకలి పోచయ్య, వేద బ్రహ్మణులు వంశీకాంత్ శర్మ, రోహిత్ శర్మ, లక్ష్మికాంత్ శర్మ, అజెయ్ శర్మ, సూ చనలు, సలహాల దారుదు సర్ధన సుదర్శనం బిహెచ్ఇఎల్, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రవేశానికి గడువు పెంపు

**-సాంఘిన సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ జయలక్ష్మీ**

**కొల్చారం, మార్చి18 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి పరీక్ష గడువును ఈ నెల 20వ తేదీ వరకు పొడగించినట్లు కొల్చారం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల స్టడీ సర్టిఫికెట్లు, క్యాస్ట్, ఇన్‌కం, లోకల్ సర్టిఫికెట్లతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ నెల 20 లోగా మీసేవా లేదా ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. గడువు పెంపును సువర్ణావకాశంగా భావించి ఆలస్యం చేయకుండా ఈ నెల 20 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

**మెదక్ మున్సిపాలిటీలో..**

**మెదక్ మున్సి పాలిటీ, మార్చి18 ప్రభాతవార్త:**
2023-24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20వ తేదీ వరకు గడవు పొడగించారని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి (డీసీవో) పి. వరలక్ష్మీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలియజేశారు. దీనికి సంబంధించినటువంటి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకకు జరుగుతుందని తెలిపారు.

## 22న నుండి చాకరిమెట్లలో దేవ కార్యక్రమాలు



నవీన్‌గుప్తకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**శివ్వంపేట, మార్చి18 ప్రభాతవార్త:**
శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామ పంచాయితీ పరిధిలోని చాకరిమెట్ల స్వయంభూ శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఈ నెల 22వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక దైవ పూజా కార్యక్రమాలు జరుగనున్నాయని కార్యనిర్వహణాధికారి సార శ్రీనివాస్, దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మల ఆధ్వర్యంలో ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో శ్రీ సీతా రామ చంద్ర స్వామి నూతన దేవాలయం నిర్మాణం పూర్తి కావడం జరిగింది. దీంట్లో భాగం గానే వారం రోజుల పాటు ఈ పుణ్యక్షేత్రం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పాలకమండలి శ్రీకారం చుట్టించింది. 22 నుండి 24వ తేదీ వరకు సప్రసాద సపరివార శ్రీ సీతా రామచంద్ర స్థిర ప్రతిష్ట మహోత్సవలు జరుగనున్నాయి. అదేవిధంగా 25వ తేదీన శ్రీ రామ తారక మూలమంత్ర హోమం నిర్వహించనున్నారు. 30వ తేదీన శ్రీ సీతా రామచంద్రుల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు చాకరిమెట్ల దేవస్థానం పాలకమండలి అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఆంజనేయ శర్మ మాట్లాడుతూ ఈ మహోన్నత ఉత్సవాలకు అధిక మొత్తంలో భక్తులు హాజరు కానున్నారని ఆయన అన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకున్న సర్పంచి

**శివ్వంపేట, మార్చి18 ప్రభాతవార్త:** ఇంటికి పెద్దదిక్కును కోల్పోయిన బాధత కుటుంబాన్ని పరామర్శించి ఆదుకున్న శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి సర్పంచి గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్ ఉదార స్వభావమిది. కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన గంపలి సిద్ధిరాములు మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న సర్పంచి శ్రీనివాస్‌గౌడ్ బాధిత ఇంటికి వెళ్లి అప్పటికప్పుడే 5 వేల రూపాయలతో పాటు వివిధ రకాల సౌకర్యాలు కల్పించారు. తమ గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న వారిని ఆదుకోవడం పట్ల తన కర్తవ్యంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వివిధ రకాల సౌకర్యాలు అందేవిధంగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఉప సర్పంచి సంధ్యారాణి శివకుమార్, ఆనంద్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికాస తరంగణిఅధ్యక్షులుగా వీరేశం గుప్తా

**జహీరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** వికాస తరగిణి జహీరాబాద్ శాఖ అధ్యక్షులుగా ప్రముఖ వ్యాపార వేత్త అల్లాడి వీరేశం గుప్తా నియమితులయ్యారు. వికాస తరగిని రాష్ట్ర అధ్యక్షులు చిన్న జీయర్‌స్వామి వికాస తరంగణి కార్యవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గౌరవ అధ్యక్షులుగా సాయిరెడ్డి విఠల్‌రెడ్డి, ప్రజ్ఞా సమన్వయకర్తగా ఎస్ విజయలక్ష్మి, ప్రజా సంబంధాల అధికారిగా జే ఉమామేశ్వరరావు, యువజన వివిధ విభాగం సమన్వయకర్తగా చిట్కూరి శ్రీవాణి, ఆరోగ్య వికాస సమన్వయకర్తగా డాక్టర్ శేష పద్మరావు, ఆర్థిక విభాగం సమన్వయకర్తగా బజుగం సంధ్యరాణిలు నియమితులయ్యారు. ఆధ్యాత్మిక సమాజిక కార్యక్రమాలల్లో పనులు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక పర సేవలందించాలని చిన్న జీయర్ స్వామి కొత్తగా ఏర్పడిన కార్యవర్గానికి సూచించారు.



మండల సభలో మాట్లాడుతున్న ఎంపిపి కొంగరి జయశ్రీ

## సమన్వయ పనులతో గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం

**ఎంపిపి కొంగరి జయశ్రీ**

**మనూర్, మార్చి 18, ప్రభాతవార్త:** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనులు చేపడితే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనించడం తధ్యమని ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ఎంపిపి అధ్యక్షురాలు కొంగరి జయశ్రీ అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. సమావేశానికి మహిళా ప్రజాప్రతినిధులకు బదులుగా వారి కుటుంబ సభ్యులు హాజరుకావడంతో అధికారులు సభ్యులు కాని వారిని సభ నుంచి బయటకు పంపేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ షాజీలుద్దీన్, ఎంపిపి ఉపాధ్యక్షులు రాములు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ అశోక్‌రెడ్డి, పిహెచ్‌సి డాక్టర్ రవికుమార్, ఏపీఓం వంశీకృష్ణ, సర్పంచులు శివాజీరావుఉ, రాజు, ఎంపిటిసి సభ్యులు పెంటయ్య, అంబారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివపంచముఖ ఆలయంలో ప్రథమ వార్షికోత్సవం



పంచముఖి అంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తుల దృశ్యం

**సదాశివపేట, మార్చి 18, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ శివ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శనివారం ప్రథమ వార్షికోత్సవాన్ని భక్తులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర టెక్స్‌టైల్స్ యజమానులు వెంకటాపురం వెంకటేశం కుమారులు సత్యనారాయణ, నాగేశ్, జీవన్ తమ ధర్మపత్నిలతో కలిసి పట్టణంలోని దుర్గమ్మ మందిరం నుంచి కళశాలతో డప్పు వాయిద్యాల మధ్య భజనలు చేస్తూ పంచముఖి ఆంజనేయస్వామి వారి ఆలయం వరకు చేరుకుని స్వామి వారికి అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు మహేష్ బ్రహ్మశ్రీ మాడుగుల సర్వోత్తమ శర్మ బృంధం ఆధ్వర్యంలో గణపతి పూజ, వాచనం, నవగ్రహ సహిత దేవత హోమాలు, ముఖ్య దేవత ఆశానం, మూల విగ్రహాలకు అభిషేకం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో కొనసాగాయి. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్ద ప్రసాదాలు, అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో గాండ్ల విశ్వనాథం, సురేష్, కె శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్, ఆంజనేయులు, హితేందర్, చంద్రసేనుడు, దొడ్ల నర్సింలు, హనుమాన్, గంగాధర్, గణేష్, సంతోష్, రామకృష్ణ, రమేష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## రాజారాం తండాలో వడగండ్ల వాన



రాజారాం తండాలో కురిసిన వడగండ్ల వాన

**కంగ్టి, మార్చి 18, ప్రభాతవార్త:** మండలంలోని రాజారాం తండాలో వడగండ్ల వాన భారీగా కురిసింది. గ్రామంలో కురిసిన వడగండ్ల వానతో చెట్ల ఆకులన్నీ రాలిపోయా యని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇండ్లపై కప్పుకున్న రేకులు పతంగుల్లా ఎగిరిపోయాయని, బిక్కు బిక్కు మంటూ రాత్రికి గడపాల్సి వచ్చిందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో సాగవుతున్న పంటలు నీటి పాలయినాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

## అధికారుల తీరుతో సమావేశం బహిష్కరణ

**-ఎంపిడిఓ సూచనలో గల ఆలస్యంగా సభ**



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న తొంట యాదమ్మ

**సదాశివపేట, మార్చి 18, ప్రభాతవార్త:** అధికారుల తీరును నిరసిస్తూ ఎంపిటిసి సభ్యురాలు సునీత భర్త సుధాకర్ మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. శనివారం ఎంపిపి అధ్యక్షులు తొంట యాదమ్మ కృష్ణ ఆధ్యక్షతన మండల సాదారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే ఎంపిటిసి భర్త సుధాకర్ అధికారుల పనితీరపై ఆవేదన వ్యక్తం చేస్తూ సభను బహిష్కరించగా అదే బాటలో ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, సత్యనారాయణ, రవి, బాస్కర్, మాధవరెడ్డి, మాణిక్‌రెడ్డి, హైమద్‌లు సభను బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తూ సభ నుంచి వెళ్లిపోయారు. ఈ సందార్బంగా సభను బహిష్కరించిన ఎంపిటిసి సభ్యులు మాట్లాడుతూ అధికారులు గ్రామాల సర్పంచులకు ఇచ్చిన మర్యాద తమకు ఇవ్వడం లేదని, తాము ప్రజలచే ఎన్నుకున్న ప్రజాప్రతినిధులము కామా అని ప్రశ్నించారు. అందుకు స్పందించిన ఎంపిడిఓ పూజ సభను బహిష్కరించిన సభ్యులను నచ్చచెబుతూ సమావేశంలో పాల్గొనే చేయడంతో సభ గంట పాటు ఆలస్యంగా మొదలయింది. ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి పూరోగతని సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మనోహర చక్రవర్తి, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## టిఎస్‌పిఎస్ ప్రశ్నపత్రాల లీక్‌లపై సిబిఐచే విచారణ జరిపించాలి

**సంగారెడ్డి బ్యూరో మార్చి 18, ప్రభాతవార్త:**
టిఎస్‌పిఎస్ ప్రశ్నపత్రాల లీక్‌లపై సిబిఐచే విచారణ జరిపించాలని టిడిపి మెదక్ పార్లమెంట్ అధ్యక్షులు ఇల్లెందు రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యాక్రమంలో భాగంగా మజీ జడ్పీ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి సంగారెడ్డిలో ఇంటింటికి కరపత్రాలను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబిఐ విచారణతో వాస్తవాలు ముందుకు వస్తాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీనాయకుల కోసంమే ప్రశ్న పత్రాలు బయటకువచ్చాయని అన్నారు. లిక్కర్‌స్కా మ్‌లో కవిత కోర్టుల చుట్టు తిరగకుండా, ఈడికి సహకరించి తననిర్దోషిత్వాన్ని నిరుపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లిక్కర్ స్కామ్‌పై చర్చించేందుకు రాష్ట్రమంత్రులు డిల్లీకి క్యూకట్టడం హస్యస్పదమన్నారు. ఇల్లెందు రమేష్‌తో పాటు రాష్ట్రప రిశీలకులు గంగాధర్‌రావు, నియోజకవర్గం కోఆర్డీనేటర్ ఆర్.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నరేంద్ర, చక్రవర్తిగౌడ్, బందెన్నగౌడ్, ప్రకాష్, మల్లేశం యాదవ్, నాగేంద్ర, హనుమంతారెడ్డి, మానేయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





ప్రమాద బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

**మర్కుక్, మార్చి 18 (ప్రభాతవార్త):**
గ్రామాల్లో పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన పుల్లె సత్తయ్య గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతునికి బిఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం ఉన్నందున ప్రమాదబీమా రూ.2 లక్షలు మంజూరు కాగా శనివారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మం గమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలతో కలిసి మృతుని భార్యకు శనివారం అందజేశారు. సర్పంచ్ అరుణనర్సింలు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేష్‌ముదిరాజ్, నాయకులు కృష్ణ, శివారెడ్డి, కనకయ్య, కుమార్, రమేష్, కరుణాకర్, స్వామి, బలరాం, ప్రశాంత్, నాయకులు పాల్గొన్నారు.

## హిందూ మతాన్ని కాపాడుకుందాం

**-జిల్లా సంకటన మంత్రి రాగిరు రాధ**



సమావేశంలో మాట్లాడుతున్న రాగిరు రాధ

**జగదేవ్‌పూర్, మార్చి 18 (ప్రభాతవార్త):**
వేల సంవత్సరాల చరిత్ర గల హిందూ మతాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి హిందువుపై ఉన్నదని విశ్వహిందూ పరిషత్ జిల్లా సంకటన మంత్రి రాగిరు రాధ అన్నారు. జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఆవరణలో శనివారం విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ భావజాలాన్ని పెంపొందించడమే విశ్వహిందూ పరిషత్ ధ్యేయమని, ప్రతి హిందువు హిందూ ధర్మాన్ని పాటిస్తూ హిందూ మత ప్రచార వ్యాప్తికి కృషి చేయాలని అన్నారు. ఉగాది రోజున జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో ప్రతి షాపుపై కాషాయం జెండా ఎగురవేయాలని, కాషాయం జెండా ఉన్న నీడలోనే వ్యాపారం కొనసాగించాలని అన్నారు. కాషాయం జెండా ఉన్న షాపులలోనే హిందువులు సామాగ్రిని కొనుగోలు చేయాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులతో పేదవారు ఎవరైనా క్రైస్తవ మతంలో చేరినట్లయితే క్రైస్తవ మతం వీడి హిందువులుగా మారినట్లయితే వారికి విశ్వహిందూ పరిషత్ అన్ని విధాలా ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. గోవద నిర్మూలనకు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు అజిత్‌రెడ్డి, భజరంగ్‌దళ్ జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు సుంకు కుమార్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు బాల్‌రాజ్, బుద్ద మహేందర్, రమేష్, శేఖర్, దోమ నర్సింలు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయానికి రాతి గడప ఏర్పాటు

**జగదేవ్‌పూర్, మార్చి 18 (ప్రభాతవార్త):**
మండలకేంద్రమైన జగదేవ్‌పూర్‌లో జైభీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన పోచమ్మ ఆలయానికి శనివారం రాతి గడపను ఏర్పాటుచేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ జైభీమ్ యూత్ కమిటీ సహకారంతో ఆలయాన్ని నిర్మిస్తున్నామని, దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపిపి బుద్ద వెంకటయ్య, మాజీ సర్పంచ్‌లు కొంపల్లి కర్ణాకర్‌ముదిరాజ్, బుద్ద జ్యోతిమహేందర్, ముదిరాజ్ సంఘం మండల కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మచ్చ గణేష్, పుష్పబిక్షపతి, బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు గడ్డం స్వప్నకనకయ్య, నిర్మాణ కమిటీ నాయకులు మచ్చ చంద్రయ్య, పంగిడి యాదయ్య, మచ్చ యాదయ్య, గడ్డం నాగయ్య, గడ్డం మల్లేశం, నర్సింలు, దార మైసయ్య, కమిటీ గౌరవ అధ్యక్షుడు మచ్చ మహేష్‌కుమార్, తుర్కపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డితో డీసీసీ అధ్యక్షులు ప్రత్యేక భేటీ

**మెదక్ మున్సి పాలిటీ, మార్చి18 ప్రభాతవార్త:**
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టిన పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో కామారెడ్డిలో శనివారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా త్వరలో మెదక్‌లో చేపట్టబోయే పాదయాత్రపై వారు మాట్లాడటం జరిగింది. అలాగే జల్లాలో పార్టీ బలోపేతంపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పలు సూచనలు చేశారు.



పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో సమావేశమైన డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి


**IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE AT SANGAREDDY**
**O.S.NO.158 OF 2022**

Betweeen:
Konda Raghurami Reddy ...Plaintiff
AND
Patlolla Narsimha Reddy and others ...Defendants

**NOTICE**

To
1. **Patlolla Narsimha Reddy S/o Patlolla Rukma Reddy,** Aged about 61 years, Occ: Business,
2. **Patlolla Vijaya Laxmi W/o Patlolla Narsimha Reddy,** Aged about 57 years, Occ: house hold,
3. **Patlolla Srikanth Reddy S/o Patlolla Narsimha Reddy,** Aged about 35 years, Occ: Private Employee,
4. **Patlolla Sruthi D/o. patlolla Narsimha Reddy,** Aged about 34 years, Occ: Business,
All are R/o. H.No. 4-7-75/4/2/1, Balaji Nagar, Sangareddy Town and Mandal, Sangareddy District - 502 001, Telangana

Take Notice that the above named plaintiff Konda Raghurami Reddy have filed the suit for specific performance of agreement of sale dt : 26/08/2020 on the file of the Hon'ble III Adl. District Judge at Sangareddy against you all. That the above case is posted to 23/06/2023 for your appearance and you make it convenient and appear before the Honble III Addl. District Judge, at Sangareddy on 23/06/2023 at 10.30 AM by person or through Advocate to represent the case or else you will be set exparte and the case will be decided in your absence

**//by court order//**

Sd/- **G.HANUMANTHA REDDY,** Advocate, Sangareddy
H.No.4-8-19, Majeera Nagar, Sangareddy Town & Dist.,T.S.-502 001, Cell: **9440081035**


పుస్తె,మెట్టెలను అందిస్తున్న సర్పంచి పూలపల్లి యాదగిరి

## పుస్తె మెట్టెలు అందజేత

**చిన్నశంకరంపేట,మార్చి 18, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం కామారం గ్రామానికి చెందిన సిద్ధిరాములు, యశోద కూతురు స్రవంతి వివాహం శనివారం నిర్వహించగా మైనంపల్లి సోషల్ వెల్ఫేర్ చైర్మన్ మైనంపల్లి రోహిత్ పుస్తె,మెట్టెలను పంపగా సర్పంచి పూలపల్లి యాదగిరి వారికి అందించారు. ఈ సందర్భంగా మైనంపల్లి రోహిత్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట పాలక వర్గ సభ్యులు స్వరూ.బాగయ్య,సంతోష్, నర్సింలు, లావణ్య, స్వామి,నిర్మల, పాండు తదితరులున్నారు.

## పురుగుల మందుతాగి యువతి ఆత్మహత్య

**హుస్నాబాద్,మార్చి18,ప్రభాతవార్త**

పురుగుల మందుతాగి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అక్కన్నపేట మండలంలోని మైసమ్మవాగుతండాలో శనివారం రోజున చోటుచేసు కుంది. ఎస్ఐ తాండ్ర వివేక్ తెలిపిన వివరాల ప్రకారం మైసమ్మవాగు తండాకు చెందిన కొప్పుల శిరీష (22) కడుపునొప్పి బరివచలేక శనివారం ఇంట్లోనే పుగుగుల మందు తాగగా గమనించిన శిరీష తల్లి వెంటనే చికిత్స నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన డాక్టర్లు తాను మరణించిందని తెలిపారన్నారు. ఈ విషయంపై మృతురాలి తల్లి యాదవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామన్నారు.

## నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేస్తున్న ప్రభుత్వం

**-తెలంగాణ జన సమితి జిల్లా కో-కన్వీనర్ నీరుడి స్వామి**

**గజ్వేల్, మార్చి 18 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేస్తుందని తెలంగాణ జన సమితి జిల్లా కో-కన్వీనర్ నీరుడి స్వామి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డును ప్రక్షాళన చేసి ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా చేయాలని అలాగే ప్రశ్నాపత్రాల లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. లీకేజీ వెనుక ప్రభుత్వ పెద్దల ప్రమేయం ఉందని ఆరోపించారు. కావున వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ దీనికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకునే వరకు తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్,మార్చి18,ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణంలోని 2వ వార్డులో టియుఎఫ్ఐడిసి నుండి మంజూరైన 20లక్షల నిధులతో సీసీరోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న స్థానిక కౌన్సిలర్ బోజు రమాదేవిరవిందర్‌తో కలసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ చేపట్టిన పనులను న్యాణ్యతతో త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి,అయూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**పాపన్నపేట, మార్చి 18, ప్రభాతవార్త:** పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొడపాక గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు,కుటుంబ సభ్యులు కథనం ప్రకారం... గ్రామానికి చెందిన వివరాములు (45) గత కొంత కాలంగా మద్యానికి బానిసైయ్యాడన్నారు. నిత్యం మద్యం తాగుతుండటంతో భార్య శామల అడ్డుచెబుతూ మద్యం సేవిస్తే ఆరోగ్యం క్షీణిస్తుందని, ఆర్థికంగా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని మంచి మాటలు చెబుతూ వచ్చేది. భార్య మాటలను పాటించలేక, మధ్యాన్ని దూరంగా ఉండలేక జీవితంపై విరిక్తి చెందిన శుక్రవారం సాయంత్రం తన ఇంట్లో పురుగుల మందును సేవించారు. అదే సమయంలో వ్యవసాయ పొలం నుంచి ఇంటికి వచ్చిన భార్య విషయాన్ని గుర్తించి భర్తను చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెదక్ ఆస్పత్రి నుంచి హైద్రాబాద్‌కు తరలించగా హైద్రాబాద్‌లో చికిత్స అందుకుంటూ శనివారం తెల్లవారు జామును తిరిగి రాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. మృతుడికి ఇరువురు కుమారులు ఉన్నారని గ్రామస్థులు పేర్కొన్నారు.

## సంగారెడ్డి ధర్నాకు తరలివెళ్లిన బిజెపి నాయకులు


సంగారెడ్డికి తరలివెళుతున్న బిజెపి నాయకుల దృశ్యం

**జహీరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లికన సర్వీస్ కమీషన్ పోటీ పరీక్షలకు సంబంధించిన పేరప్ లీకేజికి కారకులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిర్వహించే ధర్నాకు జహీరాబాద్ నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు తరలివెళ్లారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డిలో నిర్వహించే ధర్నాకు జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి నాయకులు పెద్ద ఎత్తున పార్టీకి, బండి సంజయ్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. ధర్నాకు తరలివెళ్లిన వారిలో జిల్లా కార్యదర్శి నౌబాద్ జగన్, అసెంబ్లి కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, మల్లికార్జున్‌పాటిల్, జిల్లా అధికార ప్రతినిధి చంతల్ ఘట్ సుధీర్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, వివ, ఆదర్శ్, వినయ్ తదితరులు ఉన్నారు.

### కొల్చారం మండలంలో భారీ వర్షం

**కొల్చారం, మార్చి18 ప్రభాతవార్త:** మండలంలో శనివారం రాత్రి గాలి వాన భీభత్సం సృష్టించింది. సాయంత్రం వేళ పొద్దుపోయాక గాలితో కూడి వర్షం కురవడంతో కొల్చారంతో పాటు పలు గ్రామాల్లో భారీగా వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయ్యాయి.

## జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

**నర్సాపూర్, మార్చి 18, ప్రభాతవార్త:** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ యమున జయరాంరెడ్డి

## క్షేత్రస్థాయిలో వెళ్లి అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**ఎంపీపీ యమున జయరాంరెడ్డి**

**మెదక్ రూరల్, మార్చి18 ప్రభాతవార్త:** గ్రామాల్లో తిరుగుతూ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అధికారులు పరిష్కరించాలని ఎంపీపీ యమున జయరాంరెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజలతో మమేకమై గ్రామస్థాయిలోని నాయకులను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. పశు వైద్యాధికారులు సమయానుకూలంగా స్పదించడం లేదని పాతూరు ఎంపీటీసీ శ్రీహరి వెటర్నరీ డాక్టర్ లక్ష్మణ్‌ను అడగగా తాను హవేళిఘనపూర్ మండలానికి డాక్టర్‌గా ఉండి మెదక్ మండలానికి ఇంచార్జిగా ఉన్నానని, మూడు రోజులు మెదక్ మండలాన్ని చూస్తున్నానన్నారు. కొత్త రేషన్‌కార్డులను ఇస్తామని ప్రజల దగ్గర దరఖాస్తులు తీసుకుంటున్నారు కానీ అవి ఎప్పుడు ఇస్తారో తెలపడం లేదని వైస్ ఎంపీపీ ఆంజనేయులు డిప్యూటీ తహశీల్దార్ శ్రీలతను అడగగా త్వరలోనే రేషన్ కార్డులు సంబంధించిన గవర్నమెంట్ ఆర్డర్ వస్తుందని, అప్పుడు దరఖాస్తు చేసుకున్న వారందరికీ తప్పకుండా రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. విద్యుత్ అధికారులపై ఎంపీటీసీలు, సర్పంచులు తీవ్ర స్థాయిలో విమర్శలు చేయగా తమ పద్దతులు మార్చుకోకుంటే చర్యలు తప్పవని ఎంపీపీ అధికారులకు తెలిపారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు ద్వారా మండలంలో 47 అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయని, మూడు మినీ అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయని, ఒక అంగన్వాడీ కేంద్రాన్ని తప్ప అన్ని అంగన్వాడీ కేంద్రాలకు టీచర్లు ఉన్నాయని తెలిపారు. వెలుగు సామాఖ్య ద్వారా 2178.50 లక్షలు రుణాలు ఇచ్చామని డీఆర్‌డీఏ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీరాములు, ఎంపీటీసీలు, సర్పంచిలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ఘనంగా వార్షికోత్సవం


సామూహిక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, మార్చి18 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంలోని శివాలయంలో వార్షికోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఆలయ కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శివాలయాన్ని పూలతో అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి హాజరై శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో భక్తులు పెద్దఎత్తున హాజరై దత్తాయ నమ: అంటూ కీర్తనలతో పాడుతూ, ఓం నమ:శివాయ అర్చన కార్యక్రమంలో జంటలతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ఆరుగొండ శ్రీధర్ కుటుంబ సభ్యులు కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ప్రత్యేక కృషి చేశారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, గంగసాని రాజిరెడ్డి, చౌరిగారి శ్రీనివాస్, అశోక్‌గౌడ్, శివకుమార్‌గౌడ్, పాండురంగాచారి, వనమాల అనిల్ కుమార్, వడ్ల ప్రభాకర్, కమ్మరి దశరథ్, సంఘమిత్ర యువజన సంఘం నాయకులు, ఆలయ పూజారి మురళీధర్, గ్రామ ప్రధాన పూజారి కొలచారి కృష్ణశర్మ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం నూతన రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా ప్రభాకర్

**కొల్చారం, మార్చి18 ప్రభాతవార్త:** కొల్చారం మండల నూతన రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా ప్రభాకర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ గతంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసిన శ్రీహరి కొడిపల్లికి బదలీ అయ్యారు. ఆయన స్థానంలో కొల్చారం రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా పెద్దశంకరంపేట నుండి ప్రభాకర్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. శుక్రవారం సాయంత్రం పదవీ బాధ్యతలు చేపట్టారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా రాజ్యం శ్రీనివాస్ పదవీ బాధ్యతలు చేపట్టారు. రాజ్యం శ్రీనివాస్ కొడిపల్లి నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు అన్నారు.

## బొల్లారంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

**-చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీకి వినతిపత్రం**
**-బీజేపీ నేత కేజేఆర్ ఆనంద కృష్ణారెడ్డి**



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, మార్చి18 ప్రభాతవార్త:** బొల్లారంలో ట్రాఫిక్‌కి తీవ్ర అంతరాయం కలుగుతుందని బీజేపీ సీనియర్ నేత కేజేఆర్ ఆనంద కృష్ణారెడ్డి, 22వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, టీ. రవీందర్‌రెడ్డిలు జిల్లా ఎస్పీకి శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ బొల్లారం మున్సిపల్ శాఖ తరపున నుంచి మా అభ్యర్థన ఏమనగా బొల్లారంలోని గాంధీ సర్కిల్ దగ్గర రోడ్‌పైన సుమారు 500 మీటర్ల పొడవునా ట్రాఫిక్ ఎక్కడికి అక్కడ నిలిచిపోవడం వల్ల కార్మిక సోదర సోదరీమణులకు, విద్యార్థులకు అలాగే పట్టణం వెళ్లి ఉద్యోగం చేసుకునే వాళ్లకు తీవ్రంగా ఇబ్బంది జరుగుతుంది. వాళ్ల బాధ చూడలేక మేము ఈ సమస్య మీ దృష్టికి తీసుకొస్తున్నాము. దయచేసి అక్కడ ట్రాఫిక్ పోలీస్ సిగ్నల్ వ్యవస్థను, సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బంది తొలగిస్తారని ఆశిస్తున్నాము. అదేవిధంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, మా మనవిని మన్నించి తక్షణమే చర్యలు చేపట్టాలని, మా బొల్లారం మున్సిపల్ ప్రాంత ప్రజల ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు బహూకరణ


పుస్తె మెట్టెలు అందజేస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, మార్చి18 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో పిచ్చకుంట్ల యాదగిరి కూతురు వివాహానికి పటాన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్, కృష్ణలు పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల శ్రీకాంత్, నిరుడు నర్సింలు, మహేష్, పిచ్చకుంట్ల లక్ష్మణ్, చాకలి సాయి, గుడిసెల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.


పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న మహిపాల్‌యాదవ్

## సమాచార హక్కు చట్టం గురించి అందరూ తెలుసుకోవాలి

**వర్గల్, మార్చి 18 (ప్రభాతవార్త):** సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం మహిపాల్‌యాదవ్ పేర్కొన్నారు. వర్గల్ మండలం గౌరారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు సమాచార హక్కు చట్టం ఆర్‌టిఐ ద్వారా గ్రామపంచాయతీలో ఎన్ని నిధులు ఉన్నాయని, ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి దేనికి ఖర్చు పెట్టారు అనే సమాచారాన్ని అందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి విడుదలైన నిధులు ఎన్ని, వాటి ఖర్చుల వివరాలు తెలుపాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కంటి దేవేందర్‌రెడ్డి, వడ్లకొండ వెంకటేష్, మంకి యాదగిరి, గుండు మహేష్‌గౌడ్, పల్లె నాగరాజుగౌడ్, దాచారం నాగార్జున్, పూదరి ప్రశాంత్‌గౌడ్, మఠం కుమార్‌యాదవ్, పాశం నిఖిల్‌రెడ్డి, రాజపేట రాములుగౌడ్ పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు చేయూత

**-జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్**

**వర్గల్, మార్చి 18 (ప్రభాతవార్త):** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకొని స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగాలని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఐకెపి ద్వారా బ్యాంకు రుణంతో వర్గల్‌కు చెందిన కాస మాధవి ఏర్పాటు చేసుకున్న కిరాణా దుకాణాన్ని సర్పంచ్ గోపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం యాదగిరి, సిసి సత్యనారాయణ, సుభాష్‌గౌడ్, భాస్కర్, పద్మలత, విజయ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

**-వంటేరు ప్రతాప్‌రెడ్డి**


రిబ్బన్ కట్ చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, మార్చి 18 (ప్రభాతవార్త):** యువత స్వయం ఉపాధితో ఎదగాలని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రజ్ఞాపూర్‌లో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళితో కలిసి ఆర్ ఫైన్ ఆర్ట్స్ స్టూడియోను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. చిలుముల రవీందర్ ఈ స్టూడియోను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, బిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, మాజీ కౌన్సిలర్ తుమ్మ శ్రీనివాస్, తుమ్మ నర్సింలు, జిలాని తదితరులు పాల్గొన్నారు.

### పరీక్ష రాస్తూ అస్వస్థతకు గురైన విద్యార్థి

**గజ్వేల్, మార్చి 18 (ప్రభాతవార్త):** తూప్రాన్‌కు చెందిన విద్యార్థి మ్రి సాయికిరణ్ గజ్వేల్‌లోని ప్రగతి ఒకేషనల్ కళాశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు. శనివారం గజ్వేల్ పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో ద్వితీయ సంవత్సరం పరీక్ష రాస్తుండగా అస్వస్థతకు గురయ్యాడు. దీంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా 108 అంబులెన్స్ పైలెట్ గణేష్, ఇఎంటి ధన్‌రాజ్, ఎఫ్ఆర్ స్వామిలు కళాశాల వద్దకు చేరుకొని సాయికిరణ్ సెలైన్ ఎక్కించి ప్రథమ చికిత్స అందించారు.

## ఆలయ పునర్‌నిర్మానానికి కొనసాగుతున్న విరాళాలు


విరాళాలు అందిస్తున్న దాతల దృశ్యం

**హుస్నాబాద్,మార్చి18,ప్రభాతవార్త**

మండలంలోని పందిల్ల గ్రామంలో గల శ్రీమహాలింగేశ్వరస్వామి దేవాలయ పునర్‌నిర్మాణం కొరకు విరాళాలు కొనసాగుతున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు. శనివారం రోజున ఆలయ నిర్మాణం కొరకు రజినికాంత్‌రెడ్డి 10వేల1రూపాయి అందిచగా,న్యాయవాది ఉప్పరపల్లి సంపత్ 5వేల నూట16రూ,మందాల తిరుపతి 5వేల 1వంద 16రూ,మారుపాక రాములు 5వేల 1రూ,నాగసముద్రాల గ్రామానికి చెందిన మేజబోయిన సారయ్య 2వేల 16రూ,మెట్‌పల్లికి చెందిన వెలిమల లక్ష్మిరఘుపతిరెడ్డి 2వేల నూట16రూ,సుందరగిరి గ్రామానికి చెందిన శ్రీనివాస్ 1016రూ,భాస్కర్‌రెడ్డి1వేయి1వంద 16రూ. తాటికొండ సంజీవ్2016రూాలు,ర్యాకల సత్యం 1వేయి 1వంద 16రూాలు,వెలి కనుకయ్య సురేష్‌లు రూ 516రూాలు అంద జేసినట్లు సర్పంచ్ రమేష్ తెలిపారు. విరాళాలు అందించిన దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధి,నిర్మాణానికి సహకరించాలన్నారు.

## పేదల కోసం పని చేసిన గొప్పవ్యక్తి మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న

**-టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి**


బొమ్మ వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రజాసంఘాల నేతలు

**హుస్నాబాద్,మార్చి18,ప్రభాతవార్త**

పేదల కోసం పని చేసిన గొప్ప వ్యక్తి మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న అని టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి అన్నారు. శనివారం రోజున ఆయన నాలుగవ వర్థంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వివిధ రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,ఆయన అభిమానులు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేడం లింగమూర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్నతో కలిసి మాట్లాడుతూ పేదల కోసం వెంకన్న ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. పధవులు ఉన్నా లేకున్నా పేదల కోసం పనిచేసిన నాయకుడు ఆయన అని కొనియాడారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీఉకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు చిత్తారి పద్మ,భూక్య సరోజన, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,దొడ్డి శ్రీనివాస్,కోమటి స్వర్ణలత నాయకులు చిత్తారి రవిందర్, అక్కు శ్రీనివాస్,పున్న సది,వెన్నరాజు,మల్లిఖార్జునరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఎండి హస్సన్,కొత్తపల్లి అశోక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రోజాశర్మ

## మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ : రోజాశర్మ**

**చిన్నకోడూరు, మార్చి 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మహిళల అరోగ్యానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని గోనెపల్లిలో శనివారం రుతు ప్రేమపై మహిళలకు నిర్వహించిన అవగాహన సదస్సులో అమె పాల్గొని మాట్లాడారు. ప్రతి మహిళ అరోగ్యంపై దృష్టి పెట్టాలని అన్నారు. పరుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలల్లో రాణిస్తున్నారని తెలిపారు. ప్లాస్టిక్ కప్స్ వినియోగిస్తే క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని ప్రతి మహిళ క్లాత్ ప్యాడ్స్‌ను వినియోగించాలన్నారు. మహిళలు అరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు అరోగ్యంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వనితరవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కుంటయ్య, సర్పంచ్ స్వరూప ఎల్లగౌడ్, ఎంపిటిసి పద్మ మల్లేశంగౌడ్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎపిఎం మహిపాల్, ఉప సర్పంచ్ షాదుల్లా, జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన సిఎం కెసిఆర్


సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మార్చి 18, ప్రభాతవార్త :** సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తా వద్ద సెర్ప్ జెఎసి అధ్వర్యంలో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సెర్ప్ జెఎసి నాయకులు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఇచ్చిన మాట కట్టుబడి సెర్ప్ ఉదో యగులకు పే స్కెల్ ప్రకటించడంపై సంతోషం వ్యక్తం చేశారు సెర్ప్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కరుణాకర్‌రావు, వాసుదేవ్, అంజనేయులు, శ్రీనివాస్, మైపాల్, చంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కొమురయ్య, నరసయ్య, ధర్మసాగర్, రాజయ్య, విజయనిర్మల, కవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

**-మండల విద్యాధికారి నీలకంఠం**


సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి నీలకంఠం

**కొల్చారం, మార్చి18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి నీలకంఠం అధ్యక్షతన 6-10 తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీలకంఠం మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులందరూ ఇంటి వద్ద వారి టైమ్ టేబుల్ ప్రకారం ప్రిపేర్ కావాలని, టీవీలకు, మైబైల్స్‌కు, ఫంక్షన్లకు దూరంగా ఉండాలని, అభ్యాస దీపికలను బాగా ప్రాక్టీస్ చేయాలని, విద్యార్థుల తల్లిదండ్రులు ఒత్తిడి లేకుండా చదివేలా ప్రోత్సహించాలని సూచించారు. సీ గ్రేడ్ విద్యార్థులు ఇంటి వద్ద ముఖ్యమైన జవాబులను చదివి అందరూ ఉత్తీర్ణత అయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా మన ఊరు మన బడి కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో ఎస్ఎంసీ చైర్మన్ ఎస్. యాదగిరి, కోఆప్షన్ సభ్యులు పి. రాంకిషన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏడాకులపల్లి చౌరస్తాలో డంక్ అండ్ డ్రైవ్

**ఝరాసంగం, మార్చి 18, ప్రభాతవార్త:** మండలంలోని ఏడాకులపల్లి చౌరస్తాలో శనివారం ఎస్ఐ రాజేందర్‌రెడ్డి డంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా వాహనాల చోదకులకు పరీక్షలు నిర్వహించారు. అటుగా వాహనాలపై వెళుతున్న వాహనాల చోదకులను ఆపి వాహనాల పత్రాలను పరిశీలించి డ్రైవర్‌ను డంక్ ఆండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు వాహనాలను నడిపే వ్యక్తులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్సులతో కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు తోలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అధికారుల గైర్హాజరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

**హుస్నాబాద్,మార్చి18,ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సర్వసభ్య సమావేశానికి డివిజన్ స్థాయి అధికారులు గైర్హాజరుపై ప్రజా ప్రతినిధులు మండిపడ్డారు. శనివారం రోజున హుస్నాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయగా ఈకార్యక్రమానికి ఎంపిపి లకావత్ మానససుభాష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించే సమావేశాలకు ఉన్నత స్థాయి అధికారులు రాకుంటే సమస్యలు ఎలా పరిష్కారమౌతాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోతారం గ్రామానికి మిషన్ భగీరథ నీరు రావడం లేదని ఎంపిటిసి శ్రీనివాస్ ఆ శాఖ ఏఈని నిలదీశారు. తమ శాఖకు చెందిన డివిజన్ అధికారులు కార్యాలయంలో ఉన్నా సమావేశానికి రావడం లేదని ఆరోపించారు. వచ్చేది ఎండాకాలం అని ప్రజలు రోడ్డెకకముందే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఆయిల్‌ఫామ్‌పై అధికారులు కనీసం రైతులకు అవగాహన సైతం ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. ఇక నూతన రేషన్ కార్డులు ఇవ్వరా అంటూ తహశీల్దార్ గియాస్‌ఉన్నిసా బేగంపై ఫైరయ్యారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బిపి షుగర్ గోలీలు అందడం లేదని వైద్యశాఖ అధికారులు ఈ విషయంలో సక్రమంగా పనిచేయాలని మందలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ సర్పంచ్ రోగిని తీసుకుని వస్తే రెండు గంటలు పట్టించుకోలేదని, ఒక సామాన్యులు వస్తే ఏం వైద్యం చేస్తారని ప్రశ్నించారు. ఎంపిపి లకావత్ మానససుభాష్ మాట్లాడుతూ వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివొ కుమారస్వామి, తహశీల్థార్ గియాస్ ఉన్నిసాబేగంతో పాటు సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి లకావత్ మానససుభాష్